రెండవ భాగం

మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియానీ

# విరుద్ధ భావాల నిలయుడు

# اختلافات مرزا

కూర్పు :

అల్లామా సనావుల్లాహ్ అమృత్‌సరీ (రహ్మాలై)

ఫాతెహె ఖాదియాన్

అనువాదం:

షమ్సున్నిసా అహ్మదీయా

ప్రకాశకులు :


మర్కజ్ దారుల్‌బిర్

అహ్మద్ నగర్, పెడన, ఆంధ్రప్రదేశ్, ఇండియా

ఫోన్ : 08672 200003, 9912193013

# మిర్జా వ్యతిరేకతలు

మిర్జా భావాలు, ఆలోచనలలో వైరుధ్యం, వ్యాఘాతం వుంది. ఎన్నో చోట్ల అతను తాను చెప్పిన మాటలకే విరుద్ధంగా మాట్లాడుతున్నాడు. అతని మాటలు అల్లాహ్ తరపు నుండి అయివుంటే దీంట్లో ఇన్ని వైరుధ్యాలు వుండేవి కావు. పవిత్ర ఖుర్ఆన్ ఇలా సెలవిస్తుంది :

**"ఒక వేళ ఇది గనక అల్లాహ్ తరపునుంచి గాక ఇంకొకరి తరపు నుంచి వచ్చివుంటే అందులో వారికి ఎంతో వైరుధ్యం కనబడేది". (సూరె నిసా:82)**

ఇది అల్లాహ్ తరుపున కాదు కాబట్టి దీంట్లోని ప్రతి విషయం అసత్యమని తేలిపోయింది. అతని వైరుధ్యాలలో కొన్నింటిని ఉదాహరణగా మీకు చూపిస్తు న్నాము.

**1.మసీహ్ అలైహిస్సలాం (ఏసు వారు) తిరిగి వస్తారా? రారా?**

మిర్జా ఇలాపేర్కొ న్నాడు: **'మసీహ్ నిస్సందేహంగా తిరిగి వస్తారు'.** (బరాహీనె అహ్మదియ్య:పేజి:498, 499)

తరువాత మిర్జా ఇలా అన్నాడు :

**'మసీహ్ వచ్చే ప్రసక్తే లేదు. 'నేనే మసీహ్‌ను. నేను వచ్చేశాను'**

(ఇజాలయె అవ్హామ్:పేజి 614)

**గమనిక :** మిర్జా ముందుగా మసీహ్ వస్తారని ఒప్పు కుంటూ తరువాత మసీహ్ రారు, నేనే మసీహ్‌నని ముందు మాటకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడు.

## ఈసా (యేసు) పై నిందవేశాడు

'ఈసా అలైహిస్సలాం గుణగణాలను ప్రస్తావిస్తూ, యేసు ఎదుటి వారికి నీతులు చెప్పేవారు. కాని స్వయంగా ఆచరించేవారు కాదు. కాయలులేని అత్తి చెట్టును చూసి ఆయన శపించారు. కాని ఇతరులను 'దుఆ' చేయమని ఆదేశించారు. అలాగే ఇతరులను ఎవరినీ కూడా మూర్ఖుడు అనరాదు అని బోధించి స్వయంగా యూద మతానికి చెందిన పెద్ద వారిని అక్రమ సంతానం అని అన్నారు. ఒక సారి బోధిస్తూ యూదమత గురువులను బూతులు తిట్టారు. వారికి చెడ్డ పేర్లు కూడా పెట్టారు. కాని ఇది ఉత్తమ నడవడికగల వారు చేసే పని కాదు. *(చష్మయె మసీహీ – పేజి:09)*

తరువాత మిర్జా ఇలా అన్నాడు. ఈసా (యేసు) అలైహిస్సలాం చికిత్స కొరకు కూడా అలాంటి పదాలు ఉపయోగించే వారు. కాని ఆయన అలా చెప్పేటప్పుడు ఆయన మనసు కలత చెందేది కాదు, ఆయన కోపంలో కూడా ఉండేవారు కాదు, ...... ఎందుకంటే ఆయన ఉత్తమ నడవడికని బోధించే వారు, ఆయన నోట వచ్చే పదాలు ఎంతో మృదువుగా, చల్లటి మనసుతో వచ్చేవి. *(జరూరతుల్ ఇమామ్ : పేజి : 07)*

**గమనిక :** మిర్జా ముందుగా కొన్ని కఠిన పదాలు ఏసు (ఈసా) పై మోపి ఇది ఉత్తమమైన నడవడికగల వారు చేసే పద్ధతి కాదని అన్నాడు. తరువాత ఆయన ఉత్తమ నడవడికని బోధించేవారనీ, ఆయన నోటి ద్వారా వచ్చే మాటలు ఎంతో సున్నితంగా, చల్లటి మనసుతో వచ్చేవి అని అన్నాడు.

**3. మసీహ్ సజ్జనుడా లేక దుర్మార్గుడా?**

మిర్జా ఇలా అన్నాడు:

**"ఏసు మసీహ్ తనను పుణ్యాత్మునిగా ఎందుకు చెప్పలేక పోయారంటే ఆయన మద్యం సేవించేవారు. చెడు అలవాట్లు గలవారు. మంచి గుణాలు తనలో లేవని ప్రజలకు ముందు నుంచే తెలుసు."** ***(సత్ బచన్: పేజీ 172)***

తద్భిన్నంగా మిర్జా ఇలా వ్రాస్తున్నాడు : "క్రైస్తవులే ఈసాను దేవునిగా చేసుకున్నారు. ఒకతను అతన్ని ఓ పుణ్యాత్ముడైన గురువా! అని పిలిచాడు. దానికి ఆయన ఇలా అన్నారు: **నన్ను పుణ్యాత్ముడని ఎందుకు చెబుతున్నావు? పుణ్యా త్ములు ఎవరూ లేరు.** కాని ఓ దేవా! పుణ్యాత్ముల విధానం! అందరూ తౌబా, పశ్చాత్తాపాన్ని తన అలవాటుగా చేసుకున్నారు."

*(జమీమయె బరాహీన్ భాగం :05: పేజి:107)*

**గమనిక:** మిర్జా ముందు ఏ వాక్యం ద్వారా ఆయన్ను దిగజార్చిమాట్లాడాడో అదే వాక్యాన్ని తరువాత ఆయన భక్తి, మంచితనానికి నిదర్శనంగా చూపుతున్నాడు.

**4. ఏసు గురించి దివ్య ఖుర్‌ఆన్‌లో ఉందా? లేదా?**

మిర్జా ఇలా అన్నాడు: **"ముస్లిం ప్రజలు ఈ వాస్తవం తెలుసుకోవాలి. మసీహ్ గురించి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఎక్కడా ప్రస్తావించబడలేదు".**

*(జమీమయె అన్జామ్ అథమ్ పేజి: 09)*

మరి దానికి భిన్నంగా ఇలా అన్నాడు: "అల్లాహ్ ఏసు (ఈసా అలైహిస్సలాం) పుట్టుక గురించి ఉదాహరణ చెప్పేటప్పుడు ఆదమ్ (అలైహిస్సలాం) ని ముందుంచి ఇలా అన్నాడు":

**"ఈసా ఉదాహరణ అల్లాహ్ వద్ద ఆదమ్ వంటిదే. ఎందుకంటే అల్లాహ్ ఆదమ్‌ను మట్టితో తయారుచేశాడు. (తరువాత) 'అయిపో' అన్నాడు. అది అయిపోయింది."** (సూరె ఆలి ఇమ్రాన్ : 59)

(చష్మయె మారిఫత్ పేజి : 218)

**5. ఈసా (యేసు) ప్రళయదిన సూచనేనా? కాదా?**

మిర్జా ఇలా అన్నాడు: "తెలుసుకోండి అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

"నిస్సందేహంగా అతను ప్రళయ సూచన".

ఇక్కడ ఆయన(ఏసు) వచ్చేకాలంలో ప్రళయ సూచనగా ఉంటాడని దీనర్థం ఎంత మాత్రం కాదు. ఈ సూక్తి ద్వారా తెలిసిందేమిటంటే; మసీహ్‌ను అప్పుడు ప్రళయ సూచన అని తనకు లభించిన ఏదో ఒక కారణంగా తెలుపబడింది. ఆ కారణం ఏమిటంటే అతను తండ్రి లేకుండా పుట్టాడు. దీని వివరణ

ఏమిటంటే యూదులలో ఒక వర్గం ఉండేది. ఆ వర్గం పేరు 'సదూఖి'. వారు ప్రళయ దినాన్ని విశ్వసించేవారు కాదు. అప్పుడు అల్లాహ్ కొంతమంది ప్రవక్తల ద్వారా వారికి ఈ వార్తను అంద జేశాడు. ఆ వార్త ఏమిటంటే ఒక పిల్లవాడు తండ్రి లేకుండానే జన్మిస్తాడు. ఆ జాతిలో అతను మీకు ప్రళయం సంభవించ డానికి ఒక నిదర్శనం. దాని గురించే అల్లాహ్ ఖుర్ఆన్‌లోని ఈ సూక్తిలో తెలుపుతున్నాడు :

"నిస్సందేహంగా అతను ప్రళయ సూచిక"

(43:సూరె జుఖ్రుఫ్: 64)

(అమామతుల్ బుష్రా పేజి: 90)

**గమనిక:** పైన వివరించిన మాట ప్రకారం ఈసా (అలైహి స్సలాం) తండ్రి లేకుండా పుట్టడం ప్రళయానికి ఒక నిదర్శనం.

దానికి భిన్నంగా మిర్జా ఇలా అన్నాడు: "కొంత మంది మత గురువులు **"నిస్సందేహంగా అతను ప్రళయ సూచన"** అంటే 'ఈసా'యే అని అంటున్నారు. కాని ఇలాంటి ఖుర్ఆన్ జ్ఞానం గల వారు తన విశ్వాసం పట్ల భయపడాలి. ఇక్కడ 'సాఅ' అంటే ఈసా కాదు దానర్థం ఈసా తరువాత తైతూస్ రూమి చేతులతో యూదులపై సంభవించిన శిక్ష. (ఏజాజె అహ్మదీ పేజి: 21)

**6. గత ప్రవక్తల మీద అవతరించిన గ్రంథాలన్నీ మార్చ బడినాయా? మార్చబడలేదా?**

**మిర్జా ఇలా అంటున్నాడు :** "దివ్య ఖుర్ఆన్‌లో అనేక చోట్ల చెప్పబడినట్లుగా ఖుర్ఆన్ గ్రంథం తప్ప వేరే గ్రంథాలు సత్యమైనవి కావు, అవి తమ నిజ రూపంలో లేవు. చాలామంది ఆంగ్లేయులు కూడా ఇది నిజమని సాక్ష్య మిచ్చారు". (చష్మయె మారిఫత్ పేజి:255)

దానికి భిన్నంగా మిర్జా ఇలా అన్నాడు : "ఆ గ్రంథాలన్నీ మార్చ బడినవి తమ నిజరూపంలో లేవ"ని చెప్పే వారి మాటలు సరైనవి కావు. ఇలాంటి మాటలు ఖుర్ఆన్ జ్ఞానం లేని వారే చెబుతారు.

ఇలాంటి విరుద్ధ భావాలు దైవ ప్రవక్త మాటలలో గాని, దైవ గ్రంథాలలో గాని వుండవు. ఇన్ని పరస్పర విరుద్ధ విషయాలు చెప్పేవాడు ప్రవక్త ఎన్నడూ కాలేదు. నేడు షైతాన్ ఇలాంటి ఎంతో మంది ఖాదియానీల రూపంలో అల్లాహ్ భక్తులను సన్మార్గం నుండి తప్పించడానికి పన్నాగాలు పన్నుతూనే వుంటాడు. అలాంటి సమయాల్లో మనల్ని మనం కాపాడుకుంటూ, ఇతరులను కూడా కాపాడే భాధ్యత మనపై వుంది.

అల్లాహ్ మనందరినీ సన్మార్గం పై వుంచి, షైతాన్ పన్నాగా లకు దూరంగా ఉండే సౌభాగ్యం ప్రసాదించు గాక! ఆమీన్..

మరిన్ని వివరాలకు సంప్రదించండి

**MARKAZ DARULBIR**

**Ahmed Nagar, PEDANA - 521366**

**Krishna Dist. A.P. Ph : 08672 200003, 9912193013**